## మహిషాసుర మర్ధిని స్తోత్రం - సాహిత్యం అర్థం:

1. *(ఓ దివ్యమాత, నేను నిన్ను ఆరాధిస్తాను మరియు మీ మంగళకరమైన పాదాలను ఆశ్రయిస్తున్నాను).*
   ***ఓ*** *దివ్యమాత నీకు నా నమస్కారములు, పర్వతరాజు కుమార్తెన నిన్ను నేను ప్రార్థిస్తున్నాను; నీ ఉనికి వలన ప్రపంచం మొత్తం ఆనందంతో నిండిపోయింది; ఈ లోకాన్నంతా ఒక దివ్యమైన నాటకంలా నడిపించే నీవు శివుని వాహనమైన నందిచే స్తుతింపబడినదానివి,*
   ***ప****ర్వతాలలో అత్యుత్తమమైన వింధ్య శిఖరంపై నివసించే ఓ దేవీ, శ్రీ మహావిష్ణువుకు (అతని సోదరిగా) ఆనందాన్ని కలిగిస్తూ, ఇంద్రుడు చేత స్తుతించబడే నిన్ను నేను ఎల్లప్పుడూ ప్రార్థింస్తాను,*
   ***ఓ*** *భగవతీ, నీలకంఠుడి (శివుడు) భార్యవై ఈ ప్రపంచంలో అనేక సంబంధాలను కలిగి ఉండి (విశ్వ మాతగా) మరియు సమృద్ధిని (సృష్టిలో) ప్రసాదించేదానివి,*
   ***అం****దమైన శిరోజాలతో ప్రకాశిస్తూ, రాక్షసుడైన మహిషాసురుడిని సంహరించిన ఓ పర్వతరాజ తనయా నీకు జయము జయము.*

2. ***ఓ*** *దేవీ, నీవు దేవతలకే వరాలు ఇచ్చేదానివి, దుర్ధర అనే రాక్షసుడిని మరియు దుర్ముఖ అనే రాక్షసుడిని భరించి, చివరకు వాళ్ళను వధించి ఆనందాన్ని పొందావు,*
   ***మూ****డు లోకాలను పోషించేదానివి; యుద్ధం యొక్క కోలాహలం ద్వారా పాపాలను (అంటే పాపపు రాక్షసులను) తొలగించడం ద్వారా శంకరుడిని సంతోషపరిచావు,*
   ***ఓ*** *సముద్ర పుత్రి (దేవి లక్ష్మిగా), నీవు దానవుల (దనువు నుండి పుట్టిన రాక్షసులు) కోపాన్ని అణచివేసావు, దైత్యులను (రాక్షసులు-దితి కుమారులు) కోపంతో చెదరగొట్టావు, రాక్షసుల మూర్ఖపు గర్వాన్ని ఎండగ ట్టిన నీకు జయము.*

3. ***ఓ*** *దివ్యమాత నీకు నమస్కారములు; కదంబ (దేవతలకు ఇష్టమైన చెట్టు) వృక్షాల అడవిలో సంతోషంగా మరియు ఉల్లాసంగా నివసించే నీవు నాకు తల్లివి మరియు ఈ విశ్వానికే తల్లివి,*
   ***ర****త్నాలవలే మెరిసే ఎత్తైన హిమాలయాల శిఖరాల మీద నివసించే నిన్ను నేను ఆహ్వానిస్తున్నాను,*
   ***తే****నెవలె తియ్యనైనా నీవు యుద్ధంలో సందడిగా కోలాహలంలో మునిగి తేలుతూ మధు మరియు కైటభ అనే రాక్షసుల అహంకారాన్ని అణచివేసిన నీకు జయము.*

4. **ఓ** దివ్యమాత నీవు శత్రువుల ఏనుగులను జయించి; వాటి తొండాలను, తలలను మరియు తల లేని శరీరాలను వంద ముక్కలుగా నరికివేసావు,
**నీ** వాహనమైన సింహం (జంతువుల రాజు - మృగాధిపతే) శత్రువుల శక్తివంతమైన ఏనుగుల ముఖాలపై దాడిచేసి చీల్చి చెండాడింది,
**చం**డ మరియు ముండ అనే రాక్షసుల తలలను నీ చేతుల్లోని ఆయుధాలతో పడగొట్టి, శత్రువుల సైన్యాన్ని జయించిన నీకు జయము.

5. **ఓ** దివ్యమాత, వరాల వలన అణచివేయలేని మరియు నాశనం చేయలేని శక్తిని కలిగి, యుద్ధం-మత్తులో ఉన్న దురహంకార రాక్షసులను నాశనం చేసావు,
**అ**లాంటి రాక్షసులకు అధిపతైన, ఆలోచనలో చాతుర్యంతో విశిష్టమైన పరమశివున్ని దూతగా చేసుకున్నావు,
**శుం**భ అనే రాక్షసుడు దుష్ట బుద్ధితో నిన్ను పొందాలని సుగ్రీవుడు అనే రాక్షసుడిని దూతగా పంపిస్తే, అతని ప్రతిపాదనను తిరస్కరించి, తత్ఫలితంగా జరిగిన యుద్ధంలో రాక్షసులను అంతం చేసిన నీకు జయము.

[**<u>కథ:</u>** శుంభ సేవలో ఉన్న చండ మరియు ముండ అనే ఇద్దరు రాక్షసులు పార్వతీ దేవిని చూసి ఆమె అందానికి ముగ్ధులవుతారు. వారు ఈ పార్వతీ దేవి అందచందాల గురించి శుంభకు తెలియజేస్తారు. శుంభ ఆమెను పొందాలని సుగ్రీవుడు అనే రాక్షసుడిని పార్వతి దేవి సభకు రాయబారానికి పంపుతాడు, కానీ ఆమె అతని ప్రతిపాదనని తిరస్కరిస్తుంది. దేవి పార్వతి ఇష్టపూర్వకంగా రాకపోతే, ఆమెను అపహరించాలని రాక్షస సోదరులు శుంభ, నిశుంభ నిర్ణయించుకుంటారు. మొదట ధూమ్రలోచన అనే రాక్షసుడిని మరియు అతని అరవై వేల మంది అసురుల సైన్యాన్ని పార్వతిని అపహరించడానికి పంపుతారు, కానీ ఆమె దుర్గా రూపాన్ని ధరించి మొత్తం సైన్యాన్ని సంహరిస్తుంది. తరువాత చండ మరియు ముండ రాక్షసులను మోహరిస్తారు, పార్వతి వారిని కూడా నాశనం చేస్తుంది. చండ మరియు ముండలను నాశనం చేయడం వల్ల పార్వతికి చాముండ అనే పేరు వచ్చింది. చివరగా రక్తబీజ అనే రాక్షసుడిని పంపగా అతడు కూడా కాళీ మాత చేత చంపబడ తాడు].

6. **శ**త్రువుల యొక్క భార్యలు నీ ఆశ్రయం పొందినప్పుడు ఆ వీరోచిత సైనికుల భద్రత మరియు రక్షణ యొక్క హామీని వారికి ఇచ్చిన దేవీ నీకు నమస్కారములు,
**ము**ల్లోకాలలో నీ త్రిశూలాన్ని (ఆజ్యను) ఎదిరించిన పాలకుల తలలను నీ చేతిలోని పవిత్రమైన త్రిశూలానికి అలంకరణ చేసావు,
**నీ** విజయాన్ని ధుందుభి డోలు యొక్క దుమి-దుమి శబ్దాన్ని మ్రోగించడం ద్వారా అన్ని దిశలలో వ్యాపించింది. రాక్షసులపై ఎప్పుడూ విజయాన్ని సాధించే దేవీ నీకు జయము.

7. ***కే**వలం నీ హుంకార శబ్దంతో ధూమ్రలోచన అనే రాక్షసుడిని బూడిదగా చేసావు,*
***యు**ద్ధ సమయంలో, రక్తబీజ రాక్షసుడిని మరియు అతని రక్తపు బొట్టునే విత్తనంగా చేసుకొని పుట్టిన వందలాది రక్తబీజ రాక్షసుల బలాన్ని ఎండగట్టావు,*
***య**జ్ఞాన్ని పోలిన తపస్సు చేసి వరాలను పొందిన శుంభ మరియు నిశుంభ రాక్షసులను సంహరించడం వలన మిగతా దయ్యాలు మరియు పిశాచాలకు ఆనందాన్ని కలిగించిన దేవీ నీకు జయము.*

8. **యు**ద్ధం సమయంలో నీ విల్లు యొక్క కదలికలను అనుసరించి నీ చేతులను అలంకరించిన కంకణాలు నృత్యం చేస్తున్నట్లుగా కదులుతున్నాయి,
**నీ**వు వేసిన బంగారు బాణాలు, తెలివిహీనుల శత్రువుల రక్తంతో ఎర్రగా మారి వారి హాహాకారాల మధ్య నీవు దూసుకెళుతున్నావు,
**తె**లివితక్కువగా కేకలు వేస్తూ తమ వ్యర్థమైన అహంకారాన్ని ప్రదర్శిస్తూ వివిధ రంగుల తలలతో అన్ని వైపుల నుండి చతురంగ (రథాలు, ఏనుగులు, గుర్రాలు మరియు కాల్బల సైన్యం) బలగాలతో ముట్టడించిన వారి మధ్య నుండి భీకరంగా బాణంలా దూసుకువెళ్తూ వారిని మట్టుపెట్టిన దేవీ నీకు జయము.

9. **దే**వ నర్తకీమణులు నీవు చేసే యుద్ధ వృత్తాంతాన్ని **తతథేయి తథేయి** అనే లయను అనుసరించి నాటకీయంగా వ్యక్తపరుస్తూ నృత్యం చేస్తున్నారు,
**దే**వ సంగీతకారులు కూడా ఈ యుద్ధ వృత్తాంతాన్ని **కుకుథః కుకుథో గడదాదిక** తాళాలతో యుద్ధంలో ఉండే ఉద్విగ్నమైన ఆత్రుతను వివరిస్తున్నారు,
**మృ**దంగం కళాకారులు యుద్ధం యొక్క ఉధృతను **ధు-ధు-కుట, ధు-కుక్-ట ధిం-ధిమిత** లాంటి ధ్వనిని స్థిరంగా వాయిస్తుంటే అల్లాంటి యుద్ధాన్ని సమర్ధవంతంగా చేస్తున్న ఓ దేవీ నీకు జయము.

10. **యు**ద్ధానికి ముందు విజయ ప్రార్ధనలు, యుద్ధం తర్వాత విజయ ధ్వానాలు, ఆ తర్వాత నీ స్తోత్రాలతో సమస్త జగత్తుచే పూజింపబడిన నీవు,
**యు**ద్ధం చేస్తున్నప్పుడు, నీ కాలి గజ్జెల నుండి దయ్యాలకు మరియు ఆత్మలకు ప్రభువైన పరమశివుడికి ఇష్టమైన **ఝణ ఝణ ఝింఝిమి** శబ్దంతో యుద్ధభూమి దద్దరిల్లు తోంది,
**నృ**త్యకారులు, శివుని శరీరంలో సగభాగంగా నీవు ఎలా ఇమిడి పోయావో అలాంటి వేషధారణతో నాదధ్వనికి అనుగుణంగా నాట్యం చేస్తూ నీ విజయ గాధను గానం చేస్తున్నారు, అలాంటి ప్రతేకతలు కలిగిన ఓ దేవీ నీకు జయము.

11. **నీ** అందమైన మనసు, మనోహరమైన రూపంతో ఏకమై,
**నీ** అందమైన ముఖం రాత్రి చంద్రుని వెన్నెల కాంతిని సైతం లొంగదీసుకునేలా ఉంది.,
**నీ** అందమైన కళ్ళు తేనెటీగల అందాన్ని జయిస్తున్నట్టు ఉండే ఓ దేవీ నీకు జయము.

12. **నీ**వు చేస్తున్న గొప్ప యుద్ధంలో, శత్రువుల బలమైన మల్లయోధులు, మల్లెపువ్వులా మృదువుగా కనిపించే అమ్మాయిల (పార్వతీ దేవి పరివారం) సైన్యంతో తలపడుతున్నారు,
**భి**ల్ తెగకు చెందిన నీ సైన్యం అమ్మాయిలు తేనెటీగల గుంపుల వలె సందడి చేస్తున్నారు, వాళ్ళు చూడడానికి మల్లెపూల లతలా లేతగా మృదువుగా ఉన్నారు,
**వా**రి ముఖాలు తెల్లవారుజామున అప్పుడప్పుడే మొగ్గల నుండి పువ్వులా వికసిస్తున్న అందమైన చిరునవ్వుతో వికసిస్తున్నాయి. ఆనందంగా యుద్ధంలో భాగస్వామ్యాన్ని తీసుకుంటున్న అలాంటి సైన్యాన్ని కలిగిన ఓ దేవీ నీకు జయము.

13. **చెం**పల నుండి మదం నిరంతరంగా స్రవిస్తూ గర్వంగా ఉన్న ఏనుగుల సైన్యానికి అధిపతివి,
**మూ**డు లోకాలకు ఆభరణాలైన కళలు, సౌందర్యం మరియు శక్తి యొక్క సంపదలు కలిగిన రాజ కుమార్తెవైన నీవు,
అందమైన చిరునవ్వుతో, స్త్రీల మనస్సులో కోరికలు మరియు వ్యామోహాన్ని పెంచే మన్మథుడు కుమార్తెలా మెరిసిపోతున్న నీకు జయము.

14. **మ**చ్చలేని నీ మెరిసే నుదురు కళాత్మకంగా కల్మషం లేని లేత తామరపువ్వంత అందంగా ఉంది,
**నీ** నడక హంసల గుంపు ఉల్లాసభరితంగా, ఆనందంగా ఎలా నడుస్తుందో అలా కళలన్ని కలిసికట్టుగా నడుస్తున్నట్టుగా ఉంది,
**చ**క్కగా అలంకరించబడిన నీ జుట్టు నీలిరంగు కలువ మీద మరియు బకుల పువ్వు మీద తేనెటీగల సమూహం అందంగా ఏ విధంగానైతే ఉంటుందో అలాంటి కేశాలు కలిగిన నీకు జయము.

15. **నీ** చేతిలో ఉన్న వేణువు నుండి వచ్చే ధ్వని మరియు కోకిల చిన్నబోయేంత మాధుర్యంగా ఉంటుంది నీ స్వరం,
**పు**లింద తెగ అమ్మాయిలతో కలిసి హృదయాన్ని దోచుకునే పాటలను పాడుతూ వికసించిన పూలతో అందంగా ఉన్న పర్వతాల మధ్యలో నడుస్తూ,
**మం**చి సుగుణాలతో నిండిన ఆ గిరిజన మహిళల గుంపుతో ఆడుతూ విహరిస్తున్న నీకు జయము.

16. **నీ** నడుము చుట్టూ కట్టి ఉన్న వివిధ రంగుల పట్టు బట్టల నుండి వచ్చే కాంతి, చంద్రుని ప్రకాశాన్ని కూడా తలదన్నేలా ఉంది.
**దే**వతలు మరియు అసురుల చేత నమస్కరించబడే ఓ మాతా నీ కాలి గోళ్ళపై అలంకరించబడిన వజ్రాలు, రత్నాల తేజస్సు చంద్రుడి ప్రకాశం కంటే ఎక్కువ ప్రకాశవంతంగా ఉన్నాయి.
**ఎ**త్తుగా నిండుగా ఉన్న బంగారు పర్వతాలు సైతం నీ పుష్కలమైన వక్షస్థల సౌష్ఠవానికి తలొంచాయి, అలాంటి నిండుదనం కలిగిన నీకు జయము.

17. **నీ** వేల చేతులతో, నీతో పోరాడే కొన్ని వేల మంది శత్రువులను జయించడం వలన, ఇంకొన్ని వేల చేతులు (భక్తులు) నిన్ను అనుదినం స్తుతిస్తున్నాయి.
**దే**వతలకు సవాలుగా నిలిచిన తారకాసురుడనే రాక్షసుడితో యుద్ధం చేయడానికి నీ కుమారుడైన కార్తికేయుడిని పంపించావు,
**రా**జ్యాన్ని కోల్పోయిన సురథ రాజు మరియు వ్యాపారంలో నష్టపోయిన వ్యాపారైన సమాధి నిన్ను భక్తి శ్రద్ధలతో పూజించినప్పుడు వారి భక్తికి మెచ్చి, నష్టాలలోనుండి బయటపడడానికి తగిన జ్ఞానాన్ని ఇచ్చిన నీకు జయము.

18. **క**రుణకు నిలయమైన అత్యంత పవిత్రమైన నీ కమలముల వంటి పాదాలను ప్రతిరోజు ఎవరు సేవిస్తారో,
**ఆ** పాదాలు సాక్షాత్తు కమల నివాసినైన శ్రీ మహాలక్ష్మియే, అలాంటి పాదాలను సేవించిన వారు ఆ లక్ష్మీ దేవి సాక్షాత్కారం పొందినవారవుతారు,
**నీ** పాదాలు సర్వోన్నతమైన పాదాలు అవే మాకు ఆశ్రయం, అలాంటి నీ పట్ల భక్తి లేకుండా ఎలా ఉండగలము ఓ శుభప్రదమైన తల్లీ?

19. **నీ**వు నివసించే (దేవాలయం) ప్రదేశాన్ని నీ భక్తులు బంగారంలా మెరుస్తూ మెల్లిగా ప్రవహించే నదిలోని నీటితో కడిగి శుభ్రం చేస్తారు,
**అ**లా చేయడం వలన నీ భక్తులు నీ విశాల హృదయంలో స్థానం సంపాదించి నీ దయను పొందుతారు కదా?
(**కా**బట్టి) ఓ వాణీ (సరస్వతీ దేవి) నీ పాదాల వద్ద శరణు వేడుకుంటున్నాను. పవిత్రమైన శాశ్వతమైన ఓ మహాసరస్వతి నీకు జయము.

20. **నీ** చంద్రుని వంటి ముఖం మచ్చలేని స్వచ్ఛతకు నిలయం, అది అన్ని చెడు గుణాలను అణచివేస్తుంది,
**అ**లా కాకుంటే, ఇంద్రుడి సభలో ఉన్నటువంటి చంద్రుని లాంటి ముఖం గల అందమైన స్త్రీల నుండి నా మనస్సు ఎందుకు దూరంగా ఉంది?
**నా** అభిప్రాయం ప్రకారం; నీ అనుగ్రహం లేకుండా మనలో ఉన్న శివ నామ నిధిని వెలికితీయడం సాధ్యం కాదు కదా? (అందుకే నేను నీ కృపను కోరుతూనే ఉంటాను).

21. **దుః**ఖంలో ఉన్నవారి పట్ల కరుణ చూపే ఓ తల్లి ఉమా, నీ కృపకు నన్ను పాత్రుడిని చేయు,
**ఓ** విశ్వమాత, నీ భక్తులపై అనుగ్రహం ఏ విధంగానైతే కురుస్తుందో, అదే విధంగా నీ బాణాలు శత్రువులపై కురిసి, వారి అహంకారాన్ని నాశనం చేస్తున్నాయి,
**ఓ** పూజ్యమాత, ఈ లోకంలో భరించడానికి కష్టంగా ఉన్న దుఃఖాలను మరియు బాధలను తొలగించడానికి ఏది సరైనదని నీకు అనిపిస్తుందో అదే చెయ్యి ఓ జగత్ జననీ.
***అం**దమైన శిరోజాలతో ప్రకాశిస్తూ, రాక్షసుడైన మహిషాసురుడిని సంహరించిన ఓ పర్వతరాజ తనయా నీకు జయము జయము.*